ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ: 03-10.2025 సమయం: 18.10 గంటలు

ముఖ్యాంశాలు

1. స్వావలంభన సాధించే లక్ష్యంతో ఆత్మ నిర్భర్ భారత్ దిశగా దేశ రక్షణ రంగం ముందుకు వెళ్తోందని రక్షణ శాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్ చెప్పారు.
2. కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి కిషన్ రెడ్డి ఈరోజు ప్రత్యేక ప్రచారం 5.0 కింద పాన్ ఇండియా ఈ-వేస్ట్ రీసైక్లింగ్ డ్రైవ్ ను ప్రారంభించారు.
3. జంట నగరాల్లో ఉన్న కొన్ని రక్షణ శాఖకు చెందిన భూములను తమ ప్రభుత్వానికి అందజేయాలని రక్షణ శాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్ ను రాష్ట్ర రవాణ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ విజ్ఞప్తి చేశారు.
4. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు రాహుల్ గాంధి చేపట్టిన ఓట్ చోర్ ప్రచారాన్ని తెలంగాణ వ్యాప్తంగా రేపటి నుంచి ఆ పార్టీ ప్రారంభించనున్నదని ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ తెలిపారు.

**RAJNATH SINGH:**

ప్రస్తుతం 24 వేల కోట్ల రూపాయలుగా ఉన్న దేశ రక్షణ ఎగుమతులు 2029 నాటికి 50 వేల కోట్ల రూపాయలకు చేరుకుంటాయని రక్షణ శాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్ అన్నారు. గత దశాబ్ద కాలంలోనే దేశ రక్షణ ఎగుమతులు 600 కోట్ల రూపాయలు దాటాయని, ప్రపంచంలోనే రక్షణ ఉత్పత్తులకు భారత్ కేంద్రంగా ఉండే రోజు ఎంతో దూరంలో లేదని విశ్వాసం వ్యక్తం చేశారు. హైదరాబాద్ లో ఈరోజు జైన్ ఇంటర్నేషనల్ ట్రేడ్ ఆర్గనైజేషన్ మూడు రోజుల సదస్సు - 'జీటో కనెక్ట్' ను రాజ్ నాథ్ సింగ్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి కిషన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాజ్ నాథ్ సింగ్ మాట్లాడుతూ... స్వావలంభన

సాధించే లక్ష్యంతో ఆత్మ నిర్భర్ భారత్ దిశగా దేశ రక్షణ రంగం ముందుకు వెళ్తోందని చెప్పారు.

**బైట్ ... రాజ్ నాథ్ సింగ్**

రక్షణ వ్యవస్థల్లో దేశీయ భాగాలను వినియోగించారనే మేకిన్ ఇండియా కార్యక్రమం దోహదపడిందని అన్నారు. తేజాస్ లైట్ కాంబాక్ట్ ఎయిర్ క్రాఫ్ట్ లో 64 శాతం భాగాలు దేశీయంగా తయారుచేసినవే అని చెప్పారు. అంతకుముందు కిషన్ రెడ్డి మాట్లాడుతూ... 2047 నాటికి వికసిత్ భారత్ లక్ష్యాన్ని సాధించేందుకు ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాల్లో జైన్ వర్గ ప్రజలు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

**NSD**

**CAMPAIGN:**

కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి కిషన్ రెడ్డి ఈరోజు ప్రత్యేక ప్రచారం 5.0 కింద పాన్ ఇండియా ఈ-వేస్ట్ రీసైక్లింగ్ డ్రైవ్ ను ప్రారంభించారు. ఈ ప్రాచారం ఈనెల 31వ తేది వరకు కొనసాగుతుంది. ఉపయోగపడని కంప్యూటర్లు, ల్యాప్ టాప్లు, ప్రింటర్లు, ఎల్ఈడి డిస్ ప్లే లు, మొబైల్ ఫోన్లు, ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలను క్రమపద్ధతిలో పారవేయడం లక్ష్యంగా ఈ వ్యర్థాల సేకరణ ప్రచారాన్ని చేపడుతున్నట్లు గనుల మంత్రిత్వ శాఖ తెలిపింది. దేశ స్వచ్ఛ ఇంధన పరివర్తనను పటిష్టం చేయాలనే జాతీయ క్లిష్టమైన ఖనిజాల మిషన్ లక్ష్య సాధనకు ఈ ప్రచారం దోహదపడుతుందని పేర్కొంది.

**NSD**

**పొన్నం ప్రభాకర్**

హైదరాబాద్, సికింద్రాబాద్ లో కీలక మౌలిక సదుపాయాల ప్రాజెక్టులను కల్పించేందుకు నగరంలో ఉన్న రక్షణ శాఖ భూములను రాష్ట్ర ప్రభుత్వానికి బదిలీ చేయాలని రక్షణ శాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్ ను రాష్ట్ర రవాణ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ విజ్ఞప్తి చేశారు. ప్రజా

వినియోగం కోసం కేంద్ర ప్రభుత్వ పరిధిలో ఉన్న కొన్ని భూములను రాష్ట్ర ప్రభుత్వానికి బదిలీ చేసేందుకు అంగీకరించిన కేంద్ర ప్రభుత్వానికి పొన్నం ప్రభాకర్ కృతజ్ఞతలు తెలిపారు. రక్షణ శాఖ భూములను రాష్ట్ర ప్రభుత్వానికి అందించడం వల్ల జంట నగరాల్లో పెరుగుతున్న అవసరాలకు అనుగుణంగా మౌలిక వసతుల కల్పనకు దోహదపడుతుందని, పౌరుల సౌకర్యాలను మెరుగుపరచవచ్చని మంత్రి అన్నారు. కంటోన్మెంట్ నుండి యూజర్ చార్జీల కింద రాష్ట్ర ప్రభుత్వానికి దాదాపు వెయ్యి కోట్ల రూపాయలు పెండింగ్ లో ఉన్నాయని మంత్రి గుర్తు చేశారు. సకాలంలో వాటిని విడుదల చేయాలని కూడా ఆయన రక్షణ మంత్రికి విజ్ఞప్తి చేశారు.

**పిఎస్**

**IAF-SINDOOR:**

వేగం, ఖచ్చితత్వంలో లక్ష్యాలను సాధించిన వివాదంగా ఆపరేషన్ సిందూర్ నిలుస్తుందని, భారత సైన్యం పాక్‌ను మోకాళ్లపై కూర్చోబెట్టింద ని వైమానిక అధిపతి ఎయిర్ చీఫ్ మార్షల్ అమర్ ప్రీత్ సింగ్ అన్నారు. న్యూఢిల్లీలో ఈరోజు 93వ వైమానిక దళ వార్షికోత్సవ వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. ఆపరేష్ సిందూర్ సమయంలో పాకిస్థాన్ లోని ఉగ్రవాద స్థావరాలను లక్ష్యంగా చేసుకుని భారత్ దాడులు జరిపిందని, నాలుగు నుండి 5 పాకిస్తాన్ ఫైటర్ జెట్లను ధ్వంసం చేసిందని అమర్ ప్రీత్ సింగ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...

**బైట్ ... అమర్ ప్రీత్ సింగ్**

భవిష్యత్తులో పాకిస్థాన్ మళ్లీ దుస్సాహసానికి పాల్పడితే సంసిద్ధంగా ఉన్నామని ఆయన తెలిపారు.

**NSD**

**కాంగ్రెస్**

కాంగ్రెస్  పార్టీ సీనియర్ నాయకుడు రాహుల్ గాంధి చేపట్టిన ఓట్ చోర్ ప్రచారాన్ని తెలంగాణ వ్యాప్తంగా రేపటి నుంచి ఆ పార్టీ ప్రారంభించనుంది. ఈ సందర్భంగా ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ఆకాశవాణితో ప్రత్యేకంగా మాట్లాడుతూ... రాష్ట్రంలో ప్రతి గ్రామానికి, మండలానికి తమ పార్టీ కార్యకర్తలు వెళ్లి ఓట్ చోర్ నినాదంతో ప్రచారం చేస్తారని, ప్రతి గ్రామంలో కనీసం 10 మంది ఓటర్ల నుండి దీనిపై సంతకాలు సేకరిస్తామని ఆయన తెలిపారు.
తెలంగాణలో కూడా బిజెపి ఓట్ చోర్ కు పాల్పడి, 8 లోక్ సభ సీట్లు గెలుచుకుందని ఆరోపించారు.

**సౌండ్ బైట్ ... మహేష్ కుమార్ గౌడ్**

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతో ప్రజలు సంతోషంగా ఉన్నారని ఆయన తెలిపారు. ప్రతి లబ్దిదారుడినికి సంక్షేమ పథకాలు అందుతున్నాయని, ప్రతి గ్రామంలో 80 శాతం లబ్దిదారులు ఏదైనా ఒక సంక్షేమ పథకం ద్వారా ప్రయోజనం పొందుతున్నాని ఆయన తెలిపారు.
SDP

**YOUTH PROJECTS:**
ప్రధానమంత్రి నరేంద్రమోదీ రేపు యువతకు ఉపయోగపడే 62 వేల కోట్ల రూపాయలకు విలుపైన పలు ప్రాజెక్టులను న్యూఢిల్లీ నుండి ప్రారంభిస్తారు. యువత నైపుణ్యాభివృద్ధి లక్ష్యంగా దేశ వ్యాప్తంగా ఉన్న  వెయ్యి ప్రభుత్వ ఐటిఐ ల అప్ గ్రేడేషన్ కోసం పిఎం సేతు ను ప్రధానమంత్రి ప్రారంభిస్తారు. బీహార్ లో 5 లక్షల మంది గ్రాడ్యుయేట్లకు రెండేళ్ల పాటు వెయ్యి రూపాయల నెలవారి భత్యం అందించే ముఖ్యమంత్రి నిశ్చయ్ స్వయం సహాయత బట్టా యోజనను కూడా మోదీ ప్రారంభిస్తారు.
**NSD**

**ఓవర్ బ్రిడ్జ్:**

హైదరాబాద్ లోని ఫలక్‌నుమా వద్ద 52 కోట్ల రూపాయలకు పైగా వ్యయంతో నిర్మించిన సమాంతర రోడ్ ఓవర్ బ్రిడ్జ్ ను ఈ రోజు హైదరాబాద్ ఇంచార్జ్ మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రారంభించారు. సికింద్రాబాద్ - ఫలక్‌నుమా బ్రాడ్‌గేజ్ లైన్ పై ఉన్న ఆర్‌ఓబీకి సమాంతరంగా GHMC ఈ ROB ని నిర్మించింది. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... పాతబస్తీ ఫలక్ నామాలో ఈరోజు నుంచి ప్రజలకు ట్రాఫిక్ సమస్యలు తీరుతాయన్నారు. కాగా, ఈ ROB నిర్మాణం చాంద్రాయణగుట్టను ప్రధాన ప్రాంతాలకు అనుసంధానం చేస్తూ... ఫలక్ నుమా ప్యాలెస్, చార్మినార్ కు అనుసంధానం మెరుగుపరుస్తుంది. ఈ కార్యక్రమంలో మేయర్ గద్వాల విజయలక్ష్మి, రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్, హైదరాబాద్ పార్లమెంట్ సభ్యులు అసుదుద్దీన్ ఒవైసీ, ఎమ్మెల్సీలు మీర్జా రియాజ్ ఉల్ హసన్ ఎఫెండీ , మీర్జా రహమత్ బేగ్ , ఎమ్మెల్యేలు మహమ్మద్ ముబీన్ , మీర్ జల్ఫికర్ అలీ సహా పలువురు ప్రజా ప్రతినిధులు , GHMC కమిషనర్ ఆర్వీ కర్ణన్ హాజరయ్యారు.

----MSL

**అలాయ్ భాలాయ్:**

దసరా పండుగను పురస్కరించుకుని ఏటా హైదరాబాద్ లో నిర్వహించే ఆలాయ్ భాలాయ్ – కార్యక్రమం ఈ ఉదయం వివిధ రంగాల ప్రముఖుల సమక్షంలో ఘనంగా జరిగింది. హర్యానా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ కుమార్తె బండారు విజయలక్ష్మి చైర్ పర్సన్ అయిన ఆలాయ్ భాలాయ్ ఫౌండేషన్ ఏర్పాటుచేసిన ఈ కార్యక్రమానికి మాజీ ఉప రాష్ట్రపతి M వెంకయ్య నాయుడు , రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ , రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి , మహారాష్ట్ర మాజీ గవర్నర్ Ch విద్యాసాగర్ రావు , విశ్రాంత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్వీ రమణ, తదితరులు హాజరయ్యారు.

**-----MSL/MIDDAY**

**MANN KI BAAT 11 YEARS**

ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నెలవారీ రేడియో కార్యక్రమం మన్ కీ బాత్ నేటితో 11వ సంవత్సరాలు పూర్తి చేసుకుంది. 2014 అక్టోబర్ 3వ తేదీన విజయదశమి సందర్భంగా 'మన్ కీ బాత్' మొదటి ఎపిసోడ్ ను ప్రసారం చేశారు. కాగా ఇటీవల, మన్ కీ బాత్ కార్యక్రమం 126 సంచికలో ప్రధానమంత్రి నరేంద్రమోదీ దేశ ప్రజలను  ఉద్దేశించి ప్రసంగించారు.  మన్ కీ బాత్ కేవలం రేడియో కార్యక్రమం గా మాత్రమే కాకుండా, దేశ  సాంస్కృతిక, సామాజిక పరివర్తనకు చిహ్నంగా నిలిచింది.

**NSD**

**వాతావరణం**

రానున్న 5 రోజుల్లో తెలంగాణలోని పలు ప్రాంతాల్లో ఉరుములు, మెరుపులతో ఈదురుగాలులు వీచే అవకాశం ఉందని ప్రాంతీయ వాతావరణ కేంద్రం తెలిపింది. తెలంగాణలో నైరుతి రుతు పవనాలు బలహీనపడ్డాయని పేర్కొంది. గడిచిన 24 గంటల్లో రాష్ట్రంలో ఒకటి, రెండు చోట్ల వర్షం కురిసింది.

**పిఎస్**

**దక్షిణ మధ్య రైల్వే**

దక్షిణ మధ్య రైల్వే 2025 ఏప్రిల్ నుండి సెప్టెంబర్ మధ్య కాలంలో అత్యుత్తమంగా 10 వేల 143 కోట్ల రూపాయల స్థూల ఆదాయాన్ని , సరుకు రవాణాలో 6 వేల 635 కోట్ల రూపాయల ఆదాయాన్ని, ప్రయాణీకుల విభాగం నుండి 2 వేల 991 కోట్ల రూరపాయల ఆదాయాన్ని నమోదు చేసింది. దక్షిణ మధ్య రైల్వే ప్రస్తుత ఆర్థిక సంవత్సరం మొదటి ఆరు నెలల్లో సరుకు రవాణా, ప్రయాణీకుల విభాగాలలో అత్యుత్తమ పనితీరును కనబరిచింద ని రైల్వే శాఖ ఒక ప్రకటనలో తెలిపింది.

ప్రెస్ నోట్

**PONNAM:** State Transport and Hyderabad in-charge Minister Ponnam Prabhakar requested Defence Minister Rajnath Singh to transfer Defence Lands to the State government at the earliest for vital infrastructure projects in Hyderabad and Secunderabad. In a letter addressed to Defence Minister, Ponnam Prabhakar expressed gratitude to the Centre for agreeing in principle to hand over certain lands for public use. The Minister said the release of Defence lands would help meet the growing infrastructure needs of the twin cities and improve civic amenities. He also reminded Defence Ministry that nearly 1,000 crore rupees in user charges was pending from the Cantonment to the Telangana government, and urged for its timely clearance. PN 10

**WEATHER:** Thunderstorm accompanied by lightning and gusty winds is likely to occur at isolated places over Telangana during the next five days. The Meteorological Centre said in its daily weather report today that Southwest monsoon has been weak over Telangana. Rain occurred at one or two places over the state during the last 24 hours, the report added. PN 5

**ALAI BALAI:** The 20th edition of Alai Balai, an annual cultural and social gathering, was held in a grand manner at the Exhibition Grounds at Nampally in Hyderabad today. The event, organized by Alai Balai Foundation Chairperson Bandaru Vijayalakshmi, daughter of former Haryana Governor Bandaru Dattatreya, showcased Telangana's cultural diversity while paying tribute to freedom fighters. Among the dignitaries present were Telangana Governor Jishnu Dev Verma, former Vice President M Venkaiah Naidu, Minister Komatireddy Venkat Reddy, former Governor Vijaysagar Rao, Retired Chief Justice of India NV Ramana, BJP MP Dr K. Laxman, TPCC President Mahesh Kumar Goud, CPI leader Narayana, CPI state secretary Kunanneni Sambasiva Rao, Telangana Jana Samithi chief Prof. Kodandaram among others. Dattatreya welcomed the guests with a traditional scarf. This year's special attraction was "Operation Sindhur." On the occasion, Major General Ajay Mishra was felicitated. Former Vice President Venkaiah Naidu stressed the importance of unity, cautioning against divisions on caste, religion, and community lines. MIDDAY 15



**YOUTH PROJECTS:** Prime Minister Narendra Modi will unveil various youth-focused initiatives worth over 62 thousand crore tomorrow from New Delhi. In a historic initiative for youth skilling, the Prime Minister will launch PM-SETU for the upgradation of one thousand Government ITIs across country. Modi will also launch Bihar's revamped Mukhyamantri Nishchay Svyam Sahayata Bhatta Yojana, providing a monthly allowance of one thousand rupees to five lakh Graduates for

two years. He will inaugurate Jan Nayak Karpoori Thakur Skill University in Bihar to boost Industry-Oriented courses and Vocational Education. NSD 8

**CAMPAIGN:**Union Coal and Mines Minister G. Kishan Reddy launched a Pan-India E-waste recycling drive under Special Campaign 5.0. The campaign will run till 31st of this month. The Ministry of mines said that, the e-waste collection drive aims to systematically dispose of unserviceable computers, laptops, printers, LED displays, mobile phones and other obsolete electronic equipment. It added that this initiative will support the objectives of the National Critical Minerals Mission by reducing import dependency and strengthening India's clean energy transition.NSD 8

**MKB 11 YEARS:** Prime Minister Narendra Modi's monthly radio program, Mann Ki Baat, has completed its 11th year today. On the same day in 2014, the first episode of 'Mann Ki Baat' was broadcast on Akashvani, on the occasion of Vijayadashami. Recently, Prime Minister Narendra Modi has addressed the nation in 126 episodes of the program. Our correspondent reports that Mann ki baat is not just a radio show, but a symbol of cultural and social transformation, which has reached every corner of the country. NSD 7

**IAF- SINDOOR:** Chief of Air Staff, Air Chief Marshal Amarpreet Singh, has said Operation Sindoor will be remembered as a conflict that achieved its objectives with speed and precision and the operation brought Pakistan to its knees. Addressing the annual presser on 93rd Air Force Day Anniversary Celebrations in New Delhi today, he said, India struck multiple targets in Pakistan and also destroyed four to five Pakistani fighter jets during the operation. He said a clear directive, a clear mandate was given to Indian Armed Forces. He said, during Operation Sindoor, the Indian Air Force was a prime stakeholder, taking down two major targets out of nine. **(BYTE: CHIEF)** The Air Force Chief emphasised the need to be future-ready for war. **(BYTE : AIR FORCE CHIEF) NSD 10**



**CONGRESS:** Telangana Congress party will launch a "Vote Chor" campaign, initiated by Congress Senior Leader Rahul Gandhi, across the State from tomorrow. Speaking exclusively to Akashvani today on his successful completion of one year in office as Pradesh Congress Committee President, Mahesh Kumar Goud said party activists will go to every village and mandal in the State and inform about Vote Chor alleged to be done by the BJP party and take signatures of at least 10 voters. Mahesh Kumar alleged that BJP has done "Vote Chor" in Telangana too and won eight MP seats. (**SB)**He said people are happy with the Congress government in the State on the welfare schemes introduced by the party.

He said the welfare schemes are reaching every beneficiary and added that 80 per cent of the beneficiaries in every village benefited from one or the other welfare schemes. It may be recalled that the State will go to Local Body polls this month and has been already released. SDP/GS 13

**RAJNATH**: Defence Minister Rajnath Singh today said the country's defence exports will touch 50 thousand crore rupees by 2029 from the current 24 thousand crore rupees. He said Defence exports were mere 600 crore rupees a decade ago and exuded confidence that day is not far off when India becomes factory of the world for Defence products. The Raksha Mantri inaugurated three-day Jain International Trade Organisation -JITO Connect Exhibition in Hyderabad in the presence of Union Coal Mines Minister G Kishan Reddy. Speaking on the occasion, the Defence Minister said Defence sector is moving in the direction of becoming Atma Nirbhar Bharat with an aim to achieve self-reliance. He said the Make in India programme has made it possible to use indigenous parts in the Defence systems and 64 per cent of parts in Tejas Light Combat Aircraft are made in India. The Defence Minister praised the Jain community and said the Jains have excelled in every field through their hard work, sacrifice, dedication and commitment towards the country. Earlier, Minister Kishan Reddy appealed to Jain community to become partners in the efforts being taken by the government in making the country Vikasit Bharat by 2047. MSL 16



**ROB:** A new Road over Bridge (RoB) was thrown open for traffic near historic Falaknuma Palace in the Old City of Hyderabad today. Hyderabad In-charge Minister Ponnam Prabhakar inaugurated the RoB, which has been built parallel to the existing RoB. It is expected to ease traffic congestion on the key stretch, which connects Charminar-Falaknuma road to Chandrayangutta. The 360-metre-long RoB, built at a cost of 52.03 crore rupees, will reduce travel time and ensuring free-flowing traffic in one of the busiest areas in the Old City. It will connect Chandrayangutta with major areas improving connectivity to Falaknuma Palace and Charminar. It also comes as a relief for commuters travelling towards Falaknuma, Engine Bowli, Shamsheergunj, Aliabad, Chandrayangutta, and adjoining areas. AIMIM president and Hyderabad MP Asaduddin Owaisi, Rajya Sabha member Anil Kumar Yadav, MLAs Mohammed Mubeen and Mir Zulfiqar Ali, and others participated in the programme.PN 13

**HEADLINES**

1. Defence Minister Rajnath Singh today said the country’s defence exports will touch 50 thousand crore rupees by 2029 from the current 24 thousand crore rupees
2. State Transport Minister Ponnam Prabhakar urge Defence Minister Rajnath Singh to transfer Defence Lands to the State government at the earliest.
3. Telangana Congress party to launch a “Vote Chor” campaign, initiated by Congress Senior Leader Rahul Gandhi, across the State from tomorrow.
4. Union Coal and Mines Minister G. Kishan Reddy launched a Pan-India E-waste recycling drive under Special Campaign 5.0.

**ORDER**

RAJNATH – PONNAM – CONGRESS – YOUTH PROJECTS –

**BREAK**

ALAI BALAI - MKB 11 YEARS- CAMPAIGN –ROB - WEATHER - IAF SINDOOR – OTHER ITEMS IF ANY…